

# సూర్య
నేటి దినపత్రిక

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

గురువారం

21 ఆగస్టు 2025 పేజీలు : 08


ఈ దారి.. వివరాలు 4లో

## నరకానికి రహదారి



జైలు నుంచి

## కాకాణి విడుదల


04 పేజీలో

చిన్నారుల పౌష్టికాహారం.. 4లో

## అంగన్వాడీ టీచర్‌కు ఫలహారం



అంగన్వాడీ కార్యకర్త సునీతను ప్రశ్నిస్తున్న సీడీపీవో విజయలక్ష్మి




# సేవలందక ఇక్కట్లు పడుతున్న పంచాయితీ ప్రజలు

- కనీసం సచివాలయంను కన్నెత్తి చూడని ఉన్నతాధికారులు
- సమయపాలన లేని అధికారులు, సిబ్బంది


ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి ప్రజలకు మేలు చేయాలని సంకల్పిస్తే సచివాలయ ఉద్యోగుల తీరుతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని పలువురు వాపోతున్నారు. మండలంలోని సైదాపురం గ్రామ పంచాయతీలో ఉన్న సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించకపోవడం వలన సైదాపురం గ్రామపంచాయతీ ప్రజలు పలు ఇబ్బందులకు గురవుతున్నామని వాపోతున్నారు. ఈ సచివాలయం మండల కేంద్రానికి రెండు మీటర్ల దూరంలో ఉన్నప్పటికీ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో సచివాలయ సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ సమయపాలన పాటించకుండా వారికి తీరిక వేళల్లో వచ్చి ముఖం చూపెడుతూ వెళ్లిపోతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో వీరు ఆడిందే ఆటగా, పాడిందే పాటగా విధులను నిర్వహిస్తున్నారని గ్రామ ప్రజలు మండిపడుతున్నారు. సచివాలయాలు వచ్చాక గ్రామంలోనే తమ పనులు సులభంగా పూర్తవుతాయని అనుకున్నామని, నేడు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు సచివాలయ ఉద్యోగుల తీరు పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు సచివాలయం ద్వారా సక్రమంగా ప్రజల పనులు పూర్తయ్యేటట్లు దృష్టి సారించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# దోమల నియంత్రణకు సహకరించాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** దోమలను నియంత్రణకు సహకరించి తద్వారా వ్యాధుల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు శివ కల్పన, వినీత పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి నౌషాద్ బాబు, వైద్య సిబ్బంది, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి రంగనాయకుల స్వామి ఆలయం వద్ద నుంచి పంచాయతీ బస్టాండ్ సెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. దోమ పుట్టకూడదు.. దోమ కుట్టకూడదు, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటిద్దాం, దోమతెరలు వాడండి, దోమ కాటు నుంచి రక్షణ పొందండి అంటూ నినాదాలు చేయించారు. బస్టాండ్ సెంటర్లో మానవహారం ఏర్పాటు చేసి దోమ కాటు వల్ల మలేరియా, ఫైలేరియా, డెంగీ, చికెన్ గున్యా, మెదడు వాపు లాంటి వ్యాధుల బారిన పడతారన్నారు. వైద్య సిబ్బంది, విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఆడ అనాఫిలిస్ దోమ కాటు వల్ల మలేరియా బారిన పడతారని శాస్త్రవేత్త సర్ రోనాల్డ్ రాస్ గుర్తించిన సందర్భంగా ప్రతి ఏటా ఆగస్టు 20న ప్రపంచ దోమల దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. అంతకముందు పీహెచ్సీ వ్యాక్సిన్ గదిలో సర్ రోనాల్డ్ రాస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిహెచ్‌ఓ శివకుమారి, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, ఆరోగ్య పర్యవేక్షకులు అంకమ్మ, వెంకటేశ్వర్లు, ఆరోగ్య సహాయకులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెక్కీ నిర్వహించింది..

# ఎమ్మెల్యే కావ్యని అంతమొందించడానికే

- అనుమతి లేకుండా ప్రైవేట్ స్థలాల్లో డ్రోన్‌ల వినియోగం తప్పు కాదా?
- అభివృద్ధిని జీర్ణించుకోలేకనే ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డిపై హత్యాయత్నం
- హత్యాయత్నానికి పూనుకున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిని అరెస్ట్ చేయాలి
- సమావేశంలో కూటమి నేతలు డిమాండ్



**కావలి, మేజర్‌న్యూస్ :** అన్నవరం క్వారీ వద్ద మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అనుచరులు రెక్కీ నిర్వహించింది కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డిని అంతమొందించడానికేనని తెలుగుదేశం, బీజేపీ, జనసేన నాయకులు తెలిపారు. బుధవారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అన్నవరంలోని క్వారీ వద్దకు ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి వస్తున్నారన్న సమాచారం అందుకున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి వారి అనుచరులను, ఇంటి మనుషులను, రౌడీ షీటర్లను పురమాయించి డ్రోన్ల సాయంతో వెతకడం ప్రారంభించారని అన్నారు. ఎమ్మెల్యే ఎక్కడున్నాడో తెలిస్తే దాడి చేయడానికి సులభం అవుతుందని డ్రోన్లను వాడటం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే సిబ్బంది డ్రోన్లను కనిపెట్టి వారిని అడ్డుకోవడం జరిగిందని తెలిపారు. వారిని అడ్డుకొని పోలీసులకు సమాచారం అందించడం జరిగిందని, పోలీసులకు కొందరు దొరకగా, మరికొందరు పారిపోవడం జరిగిందన్నారు. మైనింగ్ తవ్వకాలను తెలుసుకోవడానికి డ్రోన్ వినియోగించామని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి చెప్పటం హాస్యాస్పదమన్నారు. అనుమతి లేకుండా ప్రైవేట్ స్థలాల్లో డ్రోన్ల వినియోగం తప్పు కాదా? అని ప్రశ్నించారు. గత వైసీపీ ప్రభుత్వంలో దాడులు, దోపిడీ తప్ప మరేమి లేదన్నారు. ఎన్టిఆర్ విగ్రహం కూల్చి వేత నుండి అమృత్ పైలాన్ విధ్వంసం వరకు అన్నీ కూల్చివేతలేనన్నారు. గ్రావెల్, ఇసుక దోపిడీ తప్ప గతంలో అభివృద్ధి లేదన్నారు. గంజాయి వనంగా కావలిని మార్చేశారని అన్నారు. ప్రస్తుతం ఏడాది లోనే ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక ఆయనపై హత్యాయత్నానికి ఒడిగట్టారని అన్నారు. దళితులను మాజీ ఎమ్మెల్యే పావుగా వాడుకుంటున్నారని, దళితులను కేసుల్లో ఇరికిస్తూ ఆయన మాత్రం హాయిగా నిద్రిస్తున్నారని తెలిపారు. హత్యాయత్నానికి పూనుకున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని కావలిలో ప్రశాంత వాతావరణ నెలకొనేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ తట్టపర్తి వాసు, తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగం, కండ్లగుంట మధుబాబు నాయుడు, తిరివీధి ప్రసాద్ దావులూరు దేవకుమార్, ఎల్లంటి వెంకటేశ్వర్లు, జనిగర్ల మహేంద్ర యాదవ్, జనసేన కావలి పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి విటల్, బీజేపీ జిల్లా నాయకులు బెల్లంకొండ మాల్యాద్రి, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాలలో ఎస్పీబీవీడీ విజయభేరి

### విద్యార్థులను సన్మానించిన కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ నరేంద్రరెడ్డి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ ద్వితీయ సంవత్సరం నాలుగవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో పొదలకూరు ఎస్పీబీవీడీ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు విజయభేరి మోగించారు. బీకాం గ్రూప్ నందు టి.ప్రశాంతి 9.19 గ్రేడ్ పాయింట్లతో పొదలకూరు మండల ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. బీసీఏ గ్రూప్ నందు సిహెచ్ వినయ్ 9.23లతో మండల ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా ఎం.అపర్ణ 9.05, ఎం.అనిత 9.2 గ్రేడ్ పాయింట్లతో కాలేజీ ద్వితీయ తృతీయ స్థానాలను సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను బుధవారం కళాశాల యాజమాన్యం సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బి.వెంకటేశ్వర్లు, మేనేజింగ్ డైరెక్టర్ టి.నరేంద్రరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీలను సందర్శించిన కావలి డీఎల్‌పీఓ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు చాకలికొండ కాటేపల్లి పంచాయితీలను బుధవారం కావలి డిఎల్‌పిఓ రమణ వింజమూరు ఈవో, ఈవోపీఆర్డి కె.రామారావుతో కలిసి సందర్శించారు కేంద్ర రంగ పథకమైన సుమిత్వ కార్యక్రమం అమలు కోసం ఆయన ఆ పంచాయతీలను సందర్శించి పరిస్థితులను గమనించారు. గ్రామాలలో మెరుగైన సాంకేతికతతో కూడిన సర్వే కోసం ఈ కార్యక్రమం జరుగుతుందని సామాజిక ఆర్థిక సాధికారతను స్వీయ సాధికారతను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. అందులో భాగంగా ఆయన ఆయా పంచాయతీలలో ఉన్న పారిశుధ్యం ఐవిఆర్ఎస్ కాల్స్ గురించి అడిగి తెలుసుకున్నారు అలాగే పంచాయతీలలో పారిశుధ్య నిర్వహణపై అవగాహన కల్పించి ఎస్ డబ్ల్యూబిసి కార్యక్రమాన్ని పరిశీలించారు. ఐవిఆర్ఎస్ కాల్స్‌పై వింజమూరు పంచాయతీ చేస్తున్న పారిశుధ్య పనులపై 69 ప్లస్ గాను 31-గాను ఉన్నాయని ఈవో పిఆర్‌డికె రామారావు తెలిపారు. అనంతరం స్వచ్ఛభారత్ కార్యక్రమంపై పరిశీలించి తగు సూచనలు సలహాలు అందజేశారు. కార్యక్రమంలో ఆయా పంచాయతీల కార్యదర్శులు శేఖర్ నరసింహ సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆమెనిచిరువెల్ల సచివాలయాన్ని

# సందర్శించిన ఎంపీడీవో

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం ఆమెనిచిరివెళ్ల గ్రామంలోని సచివాలయాన్ని మంగళవారం ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించాలని అన్నారు. తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలని, క్షేత్రస్థాయిలో పనిమీద వెళ్లేటప్పుడు మూమెంట్ రిజిస్టర్ నందు తప్పనిసరిగా సంతకం నమోదు చేయాలని అన్నారు. పి ఫోర్ పథకంపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. వర్క్ హెూం సర్వే త్వరగా పూర్తి చేయాలన్నారు. వివిధ సమస్యలపై సచివాలయానికి వచ్చే ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. డిప్యూటీ ఎంపీడీవో మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# బిట్రగుంటను రైల్వే పరంగా అభివృద్ధి చేయండి

**బోగోలు, మేజర్‌న్యూస్ :** బిట్రగుంటలో నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలాల్లో పరిశ్రమ స్థాపించి ఉపయోగంలోకి తీసుకురావాలని, యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేయాలని విజయవాడ డివిజనల్ మేనేజర్ మోహిత్ సోనాంకి బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు షేక్ నూరుద్దీన్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు బుధవారం వినతిపత్రం సమర్పించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా బిట్రగుంట రైల్వే స్టేషన్ కు విచ్చేసిన విజయవాడ డివిజనల్ మేనేజర్ మోహిత్ సోనాంకి బిట్రగుంట రైల్వే అధికారులు ఘన స్వాగతం పలికారు. బిట్రగుంట రైల్వే స్టేషన్, రైల్వే రన్నింగ్ రూమ్, క్రూ లాబీ ఏఆర్‌సిలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. అనంతరం పలువురు రైల్వే రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు షేక్ నూరుద్దీన్, రిటైర్డ్ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ.. బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో జన శతాబ్ది, ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌లకు హాల్టింగ్ కల్పించాలని కోరారు. కరోనా సమయంలో ఆగిపోయిన రైళ్లకు క్రూ చేంజింగ్ (రైలు డ్రైవర్లు గార్డ్లు డ్యూటీ మారే ప్రక్రియ బిట్రగుంట్ల ఉండడం) కారణంతో అనధికారికంగా ఆగుతున్న రైళ్లను అధికారికంగా స్టాపింగ్ ఇస్తే బిట్రగుంట



రైల్వే స్టేషన్ యొక్క ఆదాయం పెరుగుతుందని బిట్రగుంటలో ఉన్నటువంటి 600ఎకరాల రైల్వే స్థలాన్ని సద్వినియోగం చేసుకోవాలని వినతిపత్రాన్ని సమర్పించారు. సానుకూలంగా స్పందించిన డిఆర్‌ఎం బిట్రగుంటకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శి గోవిందరాజులు, నూకసాని శ్రీనివాసులు, జై భీమ్ అంబేద్కర్ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల రవిచంద్ర అభివృద్ధి కమిటీ సభ్యులు షేక్ జలీల్, అహ్మద్ బాషా, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులకు గుండె జబ్బుల మందుల పంపిణీ




**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుభమస్తు షాపింగ్ మాల్ సహకారంతో నెల్లూరు న్యాయవాదులకు గుండె జబ్బులు నిరోధించే మందులను బుధవారం పంపిణీ చేశారు. నెల్లూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పులిమి అయ్యప్పరెడ్డి కమిటీ ఆధ్వర్యంలో మందులు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. న్యాయవాదివృత్తి ఒత్తిడితో కూడుకున్నదని, ఇటీవల హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో గుండె జబ్బులతో కొందరు న్యాయవాదులు మరణించారని ఆయన అన్నారు. న్యాయవాద వృత్తిలో ఒత్తిడికి గురికాకుండా, ప్రశాంతంగా ఉంటూ ముందస్తుగా గుండె జబ్బులు రాకుండా మందులు వేసుకుని సంతోషంగా, ధైర్యంగా ఉండాలని ఆయన న్యాయవాదులను కోరారు. నెల్లూరు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సీనియర్ న్యాయవాది రంగారావు చొరవతో శుభమస్తు షాపింగ్ మాల్ కాంప్లెక్స్ వారి సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమాన్ని బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఎన్.నాగరాజు, జాయింట్ సెక్రెటరీ లక్ష్మీనారాయణ పర్యవేక్షించారు. కార్యక్రమంలో బార్ కార్యవర్గ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు. బార్‌అసోసియేషన్‌లో గుండె జబ్బుల నిరోధక మందులు పంపిణీ చేయడం పట్ల పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

# రైతులకు కనీస మద్దతు ధర చట్టాన్ని చేయాలి : సీపీఎం

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నెల్లూరు రూరల్ మండలం లో 3వ మహాసభ నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూరు గ్రామంలో షైక్ అబ్దుల్లా అధ్యక్షతన మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ మహాసభలో పాల్గొన్న రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.శ్రీరాములు మూలే వెంగయ్యలు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం దొడ్డి దారిన తీసుకువచ్చిన రైతాంగ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా గత సంవత్సరం ఢిల్లీలో దేశంలోని రైతాంగమంతా కదలి 13నెలల పాటు ఆందోళన నిర్వహిస్తే దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పిన మోడీ ప్రభుత్వం ఇంత వరకు రైతులకు కనీస మద్దతు ధర చట్టాన్ని చేయలేదని దీనితో రైతుల ఆత్మహత్యలు పునరావృత మవు తున్నయని అన్నారు. కాబట్టి వెంటనే వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేస్తేనే దీనికి పరిష్కారమని అన్నారు. మండల కార్యదర్శి పూడిపర్తి. జనార్ధన్ మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ మండలంలోని రైతులకు గ్రామాల లోని రైతుల పొలాలకు చెరువులోని మట్టిని తోలుకునేందుకు రెవెన్యూ అధికారులు అనుమతించాలనీ, గ్రామాలలో యూరియా కొరత తీవ్రంగా ఉందని రైతులందరికీ సరిపడే విధంగా యూరియా అందించాలని,రాష్ట్ర ప్రభుత్వం రైతుల వ్యవసాయ సే ట్లకు, ఇళ్లకు అధాని స్మార్ట్ మీటర్లు పెట్టడాన్ని వ్యతిరేకించాలని, మండలంలో ధాన్యంకొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, గత ప్రభుత్వం చేపట్టిన రీసర్వేలో వచ్చిన అనేక అవకతవకలు రెవెన్యూ




సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. మహాసభ అనంతరం 11 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. అధ్యక్ష కార్యదర్శులుగా షైక్ అబ్దుల్లా, పూడిపర్తి జనార్ధన్ సభ్యులుగా పి.మనోహర్, కే.నర్సయ్య, జానా లక్ష్మీ ప్రసాద్, పి.ప్రభాకర్, పల్లవరపు శ్రీనయ్య, గంగాల వెంకటరమణయ్య, గుడి రవీంద్ర పి.వెంకటరమణయ్య, జమళ్ళ చంద్రశేఖర్ లు ఎన్నికైనారు. ఈ మహాసభలో కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పొట్టి పాలెం చంద్రమౌళి, కేవీ పిఎస్ జిల్లా కార్యదర్శి ఆలూరు తిరుపాలు, ప్రజాసంఘాల నాయకులు ముత్యాల నాగయ్య శ్రీపతి వెంకయ్య, అట్లా అనిల్, బాలు ఆదిశేషయ్య పాదర్తి మస్తానయ్య అచ్చి అనంతయ్య, బి.వెంకటసుబ్బయ్య, మరిమేసి కామాక్షయ్య పాదర్తి నారాయణ, పాదర్థి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## కాకాణిని కలిసిన లీగల్ సెల్ మాజీ అధ్యక్షుడు మురళి



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** సీనియర్ న్యాయవాది మాజీ పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు యల్లసిరి మురళీధర్ రెడ్డి తదితరులు బుధవారం మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని కలిశారు. సెంట్రల్ జైలు నుండి విడుదల అయిన ఆయనను మురళీ తదితరులు ఒంగోలు పట్టణంలో కలిశారు. 86 రోజులుగా జిల్లా జైలులో పలు అక్రమ కేసులలో గోవర్ధన్ రెడ్డిని నిర్బంధానికి గురిచేశారని మురళి ఆవేదన వ్యక్తం చేశారు. గోవర్ధన్ రెడ్డికి అండగా ఉంటామని ఆయన పేర్కొన్నారు.

## గణేష్ మండప ఏర్పాటుకు భూమిపూజ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక ఉదయగిరి బ్రిడ్జి కూడలిలో భగత్ సింగ్ గణేష్ ఆధ్వర్యంలో రెండో సంవత్సరం గణేష్ విగ్రహ ప్రతిష్టకు బుధవారం భూమి పూజను నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరి గానే ఈ సంవత్సరం కూడా గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

## జైలు నుంచి కాకాణి గోవర్ధన్ రెడ్డి విడుదల



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు సెంట్రల్ జైలు నుంచి మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి బుధవారం విడుదలయ్యారు. ఈ సందర్భంగా జైలు వద్ద వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ మేరీగ మురళీధర్, రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆనం విజయకుమార్‌రెడ్డి సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ కిలివేటి సంజీవయ్య, మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజితతో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు గోవర్ధన్ రెడ్డికి స్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వం గోవర్ధన్ రెడ్డిపై పెట్టిన అక్రమ కేసుల్లో చివరికి న్యాయమే గెలిచిందని పార్టీ కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. తమ అభిమాన నాయకుడు గోవర్ధన్ రెడ్డితో కరచాలనం చేసేందుకు దారి పొడువునా వేలాదిమంది కార్యకర్తలు పోటీపడ్డారు. వేలాదిగా తరలివచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల తాకిడితో బుజబుజ నెల్లూరు జాతీయ రహదారి కిక్కిరిసిపోయింది. కాకాణి గోవర్ధన్ రెడ్డికి అడుగడు గునా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు జననీరాజనం పలికారు.

## నిడిగుంట అరుణకు జ్యుడీషియల్ రిమాండ్

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించిన నిడిగుంట అరుణకు అరదండాలు పడ్డాయి. కోవూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పడుగు పాడు గ్రామంలో దిశ మహిళా సంస్థ అధ్యక్షురాలుగా చెప్పుకొని ఒక అపార్ట్మెంట్ యజమానిని బెదిరించి డబ్బులు ఇవ్వకుండా బ్లాక్ మెయిల్‌కు పాల్పడిందని నమోదైన కేసులో నిందితురాలు నిడిగుంట అరుణకు 14 రోజుల జుడిషియల్ రిమాండ్ విధిస్తూ నెల్లూరు రెండవ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్, కోవూరు కోర్టు ఇంచార్జ్ మేజిస్ట్రేట్ ఎల్ శారదారెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కోర్టు ఉత్తర్వులతో నిందితురాలు నిడిగుంట అరుణను పోలీసులు జిల్లా జైలుకు తరలించారు. ఇటీవల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక ఖైదీతో సన్నిహితంగా మెలిగి సోషల్ మీడియాలో వైరల్ అయిన సంఘటనతో అరుణ అరాచకాలు దౌర్జన్యాలు వెలుగు చూశాయి. జీవిత ఖైదు అనుభవిస్తున్న శ్రీకాంత్‌కు పెరోల్ రావడానికి రాజకీయ సంబంధాలు నెరపిన మహిళగా అరుణ ప్రచారంలో ఉన్నారు.

## మాపై దాడి చేశారు.. న్యాయం చేయండి

● హాస్పిటల్ అభివృద్ధి కమిటీకి నర్సింగ్ స్టాఫ్ వినతి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిజిహెచ్‌లో విధులు నిర్వహిస్తున్న మేల్ నర్సింగ్ స్టాఫ్ పై దాడి పీజీలు, జూనియర్ డాక్టర్లు చేశారని ఈ ఘటనపై జిల్లా అధికార యంత్రాంగంతో పాటు హాస్పిటల్ అభివృద్ధి కమిటీ స్పందించి తగిన న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంటాక్ట్ స్టాఫ్ నర్సెస్ స్ట్రగుల్ కమిటీ నేతలు జిజిహెచ్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ మడపర్తి శ్రీనివాసులు సభ్యులు దారా మల్లికి బుధవారం వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 18వ తేదీ సాయంత్రం 6:45 సమయంలో మేల్ స్టాప్ నర్స్‌గా పనిచేస్తున్న జిసి వెంకటయ్యపై పీజీలు, జూనియర్ డాక్టర్లు దాడి చేశారని ఈ ఘటన నర్సింగ్ సిబ్బందిలో భయాన్ని సృష్టించిందన్నారు. కొన్ని మనసు పడతారు పెట్టుకొని వెంకటయ్యపై దాడి చేశారని హెడ్ నర్స్ శాంతి అడ్డం తీయబోగ ఆమెను కూడా దుర్భాషలాడారన్నారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారించి తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాంటాక్ట్ స్టాఫ్ నర్సెస్ స్ట్రగుల్ కమిటీ నేతలు సత్యవతి, రూతు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల పౌష్టికాహారం.. అంగన్వాడీ టీచర్‌కు ఫలహారం

**అంగన్వాడీ సరుకులు ఆటోలో తరలిస్తున్న టీచర్**
**రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న స్థానికులు**
**విచారణలో నిగ్గు తేలిన నిజం**
**టీచర్‌పై చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు**


అంగన్వాడీ కార్యకర్త సునీత ఎత్తుకెళ్లిన కోడిగుడ్లు, పాలు



పొదలకూరు, మేజర్‌న్యూస్ :

*అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు అందాల్సిన పౌష్టిక ఆహారం అంగన్‌వాడీ టీచర్‌కు ఫలహారంగా మారిన సంఘటన పొదలకూరు పంచాయతీ పరిధిలోని తోకంచి కాలనీలో బుధవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.*

తోకంచి కాలనీలో అంగన్వాడీ కార్యకర్తగా పనిచేస్తున్న సునీత చిన్నారులు, గర్భవతులు, బాలింతల నోర్లు కొట్టి ప్రభుత్వం ఉచితంగా అందజేసే పౌష్టికాహారాన్ని గత కొంత కాలంగా పక్కదారి పట్టిస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి కేంద్రంలోని కోడిగుడ్లు, పాలు, బాలామృతం, చిక్కీలు, రాగి పిండి తదితర పౌష్టికాహారాన్ని మొత్తం ఆటోలో బజారుకి తరలిస్తుండగా గ్రామస్తులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని ఐసీడీఎస్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఐసీడీఎస్ సీడీపీఓ విజయలక్ష్మి తోకంచి గ్రామానికి చేరుకొని గ్రామస్తుల సమక్షంలో గర్భవతులు, బాలింతలను విచారించారు. అక్కడ పనిచేసే అంగన్వాడీ కార్యకర్త సునీత తమకు గత కొంతకాలంగా సరుకులు ఇవ్వడం లేదని, అదేమని అడిగితే ప్రభుత్వం నుంచి రాలేదని తమను బెదిరిస్తోందని వాపోయారు. అంగన్వాడీ కేంద్రాలపై ఐసీడీఎస్ సూపర్వైజర్, సీడీపీఓల పర్యవేక్షణ లేకపోవడంతో కార్యకర్తల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని బీజేపీ, టీడీపీ నాయకులు ఈ సందర్భంగా ఆరోపించారు. చిన్నారుల పౌష్టికాహారాన్ని అమ్మకానికి తరలించిన అంగన్వాడి కార్యకర్తపై గట్టి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

### అంగన్వాడీ సరుకులు బజారుకు తరలించడం నేరం..

**దాసరి సురేంద్ర, బీజేపీ నాయకులు**



తోకంచి కాలనీ అనేది ముంపు పునరావాస కేంద్రం. ఇక్కడ ఎక్కువగా ఎస్సీ ఎస్టీ బీసీ మధ్య తరగతి కుటుంబాల వారు నివసిస్తుంటారు. వారి పిల్లలను కాన్వెంట్లకు పంపలేక అంగన్వాడీ కేంద్రాలకు పంపుతున్నారు. వారికి ప్రభుత్వం అందజేసే పౌష్టికాహారాన్ని ఇక్కడి అంగనవాడి టీచర్ వారికి ఇవ్వకుండా బజారుకు తరలించి అమ్ముకోవడం సహించరాని నేరమన్నారు. కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకువచ్చేలా వ్యవహరిస్తున్న అంగన్వాడీ టీచర్ సునీతపై కఠిన చర్యలు తీసుకోవాలి.

### సరుకులు ఇవ్వడం లేదు

**రమణమ్మ, తోకంచి కాలనీ**



పిల్లలకు ప్రతి నెలా అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పాలు, కోడిగుడ్లు, పిండి తదితర పౌష్టికాహారం లాంటివి టీచర్ సక్రమంగా ఇవ్వడం లేదు. అడిగితే గవర్నమెంట్ వాళ్ళు పంపలేదు. మా చేతి డబ్బులు వేసి మీకు పెట్టాలనా నా వల్ల కాదు అని అంటోంది.

కాగా ప్రభుత్వం అంగన్వాడి కేంద్రానికి అందించిన పాత్రలు, ఫర్నిచర్, పిల్లల ఆట వస్తువులు ఏమి సెంటర్‌లో కానరాలేదు. అన్నింటిని కార్యకర్త తరలించేసిందని స్థానికులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో సీడీపీఓ విజయలక్ష్మి మాట్లాడుతూ.. అంగన్వాడీ కార్యకర్త సునీత దాటవేస్తూ పట్టుబడిన సరుకులను పరిశీలించానని, నివేదికను ఉన్నతాధికారులకు అందజేసి కఠిన చర్యలు తీసుకొంటామని చెప్పారు.

### టీచర్ నియామకమే అక్రమం..

**శ్రీనివాసులు నాయుడు, టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్,**



తోకంచి అంగన్వాడీ కేంద్రంలో పనిచేస్తున్న టీచర్ సునీత నియామకమే అక్రమం. ఆమె నియామకంపై విచారణ జరిపించాలి. గత కొన్ని నెలలుగా చిన్నారులు, ఆలింతలు గర్భవతులకు ఇవ్వాల్సిన పౌష్టికాహారాన్ని పక్కదారి పట్టిస్తోంది. ఒకటికి రెండుసార్లు హెచ్చరించాం.. అయినా ఆమె పద్ధతిలో మార్పు రాలేదు. మంగళవారం రాత్రి ఆటోలో సరుకులు తరలిస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నాం. జిల్లా ఉన్నతాధికారులు అంగన్వాడి టీచర్‌పై చర్యలు తీసుకుని చిన్నారులకు పౌష్టికాహారం అందేలా చూడాలి.

## జైలు నుంచి కాకాణి విడుదల

### సర్వేపల్లి ప్రజల్లో హర్షం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి, సర్వేపల్లి నియోజకవర్గ నాయకుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి బుధవారం నెల్లూరు సెంట్రల్ జైలు నుంచి విడుదలయ్యారు. ఈ సందర్భంగా జైలు వద్దనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కీలక నేతలు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఎంఎల్సీలు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మెరీగ మురళీధర్, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి, సూళ్లూరుపేట ఇన్‌చార్జ్ కిలివేటి సంజీవయ్య, మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజితతో పాటు అనేక మంది వైఎస్సార్సీపీ నాయకులు జైలు వద్ద హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుల్లో చివరికి న్యాయమే గెలిచిందని కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. సర్వేపల్లి అభివృద్ధి ప్రదాత, పేదల పాలిట పెన్నిధి మళ్లీ ప్రజల మధ్యకి వచ్చిన ఈ రోజు పండుగ రోజు అని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. వేలాదిమంది కార్యకర్తల తాకిడితో నెల్లూరు జాతీయ రహదారి కిక్కిరిసిపోయింది. విడుదల అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. నాపై పెట్టిన కేసులు రాజకీయ ప్రతీకారమే, కానీ ఎప్పటిలాగే న్యాయం గెలిచిందన్నారు. నా బలం సర్వేపల్లి ప్రజలేనని, వారి ఆశీస్సులుంటే ఎవ్వరూ నాకు ఏమీ చేయలేరన్నారు. నేను మళ్లీ మీ మధ్య ఉండి, మీ అభివృద్ధి కోసం, మీ హక్కుల కోసం మరింత బలంగా పోరాడుతానని వ్యాఖ్యానించారు. తమ అభిమాన నాయకుడిని చూసేందుకు వేలాదిమంది దారిపొడవునా నిలబడి జన నీరాజనం పలికారు. అడుగడుగునా "బాస్ ఈజ్ బ్యాక్.. జై గోవర్ధన్ అన్నా" అంటూ నినాదాలు మార్మోగాయి.

## ప్లీజ్.. డ్రగ్స్ వద్దు బ్రో !



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, డీఎస్పీ సింధు ప్రియా ఆదేశాలతో నగర నవాబుపేట టూటౌన్ సీఐ జి.వేణుగోపాల్ రెడ్డి చెడు వ్యసనాల గురించి యువతకు పలు సూచనలు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రగ్స్, వివిధ రకాల మత్తు పదార్థాల వ్యామోహంలో పడి యువత అద్భుతమైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని, కొంత మందైనా మార్పు చెంది మంచి జీవితాన్ని కొనసాగిస్తే సమాజం మిమ్మల్ని ఎంతో గౌరవిస్తూ సంతోషిస్తారన్నారు. సరదాగా టీనేజ్లో మొదలయ్యే చెడు అలవాట్లు మనకు తెలియకుండానే మనం వాటికి బానిసరిపోతామని, ముఖ్యంగా డ్రగ్స్ గంజాయి తీసుకోవడం వల్ల మీరు ఏం చేస్తున్నారో మీకే అర్థం కాని పరిస్థితి ఏర్పడుతుందని, ఆ మత్తులో క్షణికావేశంలో మీరు చేసే తప్పుల వల్ల మీ జీవితాలు నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. కావున చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ శ్రద్ధగా చదువుకుంటూ సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, అలాకాకుండా మీ ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తే తాట తీసి చట్టపరమైన చర్యలు తీసుకుంటానని.. **'ప్లీజ్ డ్రగ్స్ వద్దు బ్రో'** అంటూ టూటౌన్ సీఐ వేణుగోపాల్ రెడ్డి యువతకు సూచించారు.

# ఈ దారి.. నరకానికి రహదారి



**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :**

అడుగడునా ఆడుసు.. ప్రజలంటీ అలుసు.. అందుకు ఈ రహదారే సాక్ష్యం. గూడూరు, డేగపూడి రోడ్డు నిత్యం రాకపోకలు సాగించే రహదారి. అటు గూడూరు, ఇటు పొదలకూరు చుట్టూ ప్రాంతాలలో నిమ్మ రైతులు రాకపోకలు సాగించేది ఈ రహదారినే. గూడూరు నిమ్మ మార్కెట్ యాడ్‌కు, పొదలకూరు మార్కెట్ యాడ్‌కు చుట్టూ పక్కల నిమ్మ రైతులు వ్యాపారం నిమిత్తం రాకపోకలతో నిత్యం రద్దీగా ఉంటుంది. దీంతోపాటు ఈ ప్రాంతంలో సిద్దలయ్య కోన, తలుపూరులో వెలసిన ఉన్న శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి ప్రియశిష్యులు నారాయణ దాసుస్వామి ఆశ్రమంకు రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేస్తుంటారు. అలాంటి ఈ రహదారిపై పెద్ద పెద్ద గుంతలుపడి ప్రమాద భరితంగా మారింది. రోడ్డు గుంతలమైనందు వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. అటు ప్రజా ప్రతినిధులు కానీ, అధికారులు కానీ గత 15 ఏళ్లుగా ఈ రోడ్డు దుస్థితిలో ఉన్నప్పటికీ ఎవ్వరు పట్టించుకొన్న దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే, అధికారులు జోక్యం చేసుకొని ఈ రోడ్డు నిర్మాణానికి పూనుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



# అన్నవరం క్వారీ ఘటనను ఖండించిన వైసీపీ

**కావలి, మేజర్‌న్యూస్ :** మంగళవారం జలదంకి మండలం అన్నవరం క్వారీ దగ్గర వైయస్సార్సీపి సోషల్ మీడియా వారు రెక్కీ నిర్వహిస్తూ ప్రస్తుత కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని హత్య చేసేందుకు వచ్చిన అభియోగంపై ఎమ్మెల్యే కావ్య ఫిర్యాదు మేరకు అరెస్టు చేయడం జరిగింది. అనంతరం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి నాపై మాజీ శాసనసభ్యులు హత్యా ప్రయత్నం చేసేందుకు వీరిని పంపించినట్లు అభియోగం చేశారు. ఈ ఘటనపై బుధవారం కావలి నియోజకవర్గం వైసీపీ నాయకులు అధికార ప్రతినిధులు పత్రికల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. డ్రోన్ కెమెరాతో క్వారీ యొక్క హద్దులు వాటి ఎంతవరకు ఈ క్వారీని వాడుతున్నారు. విస్తీర్ణం ఎంతవరకు వీటి త్రవ్వకాలు జరిగిన విజువల్స్ తీసుకొని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి చెప్పడం నిజమేనని కానీ దీన్ని ఆసరా చేసుకొని అక్కడ క్వారీలో పనిచేస్తున్న వర్కర్స్ మోటార్ బైక్ వేసుకుని తిరిగి వెళుతున్న సమయంలో కారుతో మోటర్ బైక్ను గుర్తించి వారిని కారులో కిడ్నాప్ చేయడం జరిగిందని అనంతరం విషయం తెలుసుకున్న అక్కడ ప్రజలు మాజీ ఎమ్మెల్యే కే ఫోన్ చేయడం మాజీ ఎమ్మెల్యే జిల్లా సూపర్నెంట్ ఆఫ్ పోలీస్ వారికీ చరవాణిలో మాట్లాడగా, నేను వేరే పని మీద బిజీగా ఉన్నాను మీతో ఏఎస్పీ మాట్లాడుతారని చెప్పడం జరిగిందని, ఆ తర్వాత జరిగిన దృశ్యం సినిమా కావలి పట్టణాలు ప్రజలకు తెలిసిందని వారు తెలిపారు. అంతేకాకుండా కావలి పట్టణంలో విలువలతో కూడిన రాజకీయాలు చేయగల చేయాలే గాని ఇటువంటి కుట్రపూరితమైన రాజకీయాలు చేస్తే ప్రజలు, దేవుడు కూడా క్షమించరని, ప్రతి ఒక్కరికి అవకాశం వస్తుందని మాకు కూడా రాబోయే రోజుల్లో వైసిపి పార్టీ అధికారంలోకి వస్తుందని వారు తెలిపారు. మాజీ ఎమ్మెల్యేపై ఎటువంటి అక్రమమైన



కేసులు పెట్టడం అది రాజకీయంగా ఓడిపోయినట్టుంది. నిజాయితీగా దార్ఢంగా ధైర్యంగా ఎదుర్కోవాలి కానీ ఇటువంటి చౌకబార రాజకీయాలు చేయడం బాగోలేదని తెలిపారు. రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో ఉన్నప్పుడు ఇటువంటి చౌక్ బార్ రాజకీయాలు చేయలేదని యదార్ధంగా విలువలతో కూడిన రాజకీయాలు చేశారని తెలిపారు. ప్రస్తుత ఎమ్మెల్యే చేస్తున్న అన్యాయాలు, అక్రమాలపై రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి రుజువులతో పాత్రికేయుల సమావేశంలో చూపించడంతో తను రాజకీయంగా ఎక్కడ మచ్చ వస్తుందోనని ఇటువంటి రాజకీయాలకు పాల్పడడం ఎంతవరకు సమంజసమని, కావలి నియోజకవర్గ ప్రజలే కాకుండా రాష్ట్రం కూడా ఈరోజు కావలి వైపు చూస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గ ఉన్న వైసిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కావలి ఎమ్మెల్యే కావ్యాను హతమార్చడానికే రెక్కీ

- రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి తొత్తులుగా జలదంకి మండలం కొందరు వైసీపీ నేతలు
- ఉనికి కోసమే రామిరెడ్డి హత్య రాజకీయాలు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని హతమార్చడానికి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి పథకం ప్రకారం ఆయన అనుచరులతో అన్నవరం కోరి వద్ద రెక్కీ నిర్వహించారని జలదంకి ఎంపీపీ గోచిపాతల వెంకటరమణయ్య ఆరోపించారు. బుధవారం జలదంకిలోని కళ్యాణమండపంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కావలి పట్టణాన్ని అభివృద్ధిలో కనక పట్టణం చేయాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పనిచేస్తున్నారని, ప్రజలలో కూడా ఎమ్మెల్యేకి మంచి పేరు వచ్చిందని, ఎక్కడ ప్రజలలో కావ్య పాతుకు పోతాడనే ఉద్దేశంతోనే మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మంగళవారం అన్నవరం క్వారీ వద్ద హత్యాయత్నానికి వడి కట్టారన్నారు. ప్రజల మన్ననలను పొందితే ప్రజలు పట్టం కడతారని ఈ విషయాన్ని రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు. తమ నేత కావ్య కృష్ణారెడ్డికి ఏదైనా జరిగితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. తెలుగుదేశం మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిట్టా బత్తిన మస్తాన్ రెడ్డి మాట్లాడుతూ.. సొసైటీ ప్రెసిడెంట్‌గా, అనతి కాలంలోనే జలదంకి మండలం ఎంపీపీగా పదవులు పొంది ప్రజల మన్ననలను పొందిన నేత కావ్య కృష్ణారెడ్డి అని, కావలి ఎమ్మెల్యేగా నియోజకవర్గ చరిత్రలో అత్యధిక మెజారిటీతో గెలిచిన నేత కావ్య కృష్ణారెడ్డి అన్నారు. రాజకీయ ఉనికి కోసమే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి కావ్య కృష్ణారెడ్డిని హతమార్చాలని చూసారని, జలదంకి మండల ప్రజలు ఒక్కసారి కన్ను తెరిస్తే ప్రతాప్ కుమార్‌రెడ్డి ఎక్కడ ఉంటారో అనేది గుర్తుంచుకోవాలన్నారు. హింసకు ప్రతి హింస పద్ధతి కాదని కావ్య కృష్ణారెడ్డి సంయమనం పాటించాలని కార్యకర్తలకు నాయకులకు సూచించారని, ఎమ్మెల్యే ఓర్పే ప్రతాప్ రెడ్డికి శ్రీరామరక్ష అయిందని లేకుంటే ఈపాటికే రామిరెడ్డికి తమ ప్రతాపం చూపించేవారిని హెచ్చరించారు. కావలి ఎమ్మెల్యేలుగా జలదంకి మండలం నుంచి నలుగురు ఎమ్మెల్యేలు ఎన్నికయ్యారని, వారిలో కావ్య కూడా ఒకరన్నారు. ఈ నలుగురు ఎమ్మెల్యేలు కూడా నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేశారని, 14 నెలల కావ్య పాలనలో కావలి ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. చేతనైతే అభివృద్ధిలో ఫాల్పంచుకోవాలని రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి హితవు పలికారు. ఎంపీటీసీలు గొర్రెపాటి ఎలమందరెడ్డి, కోర్సపాటి మాధవరెడ్డిలు మాట్లాడుతూ.. ప్రజాభిమానం కోల్పోతున్న ప్రతాప్ కుమార్‌రెడ్డి ఫ్రస్టేషన్లోనే కావ్యపై హత్యాయత్నానికి ఒడిగట్టారన్నారు. జలదంకి పంచాయతీ ఉపసర్పంచ్ కూరపాటి మాల కొండారెడ్డి (చిన్న) మాట్లాడుతూ కావలి ప్రజలు ఇల్లు కట్టుకోవాలంటే అప్పటి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి కప్పం చెల్లించాల్సి వచ్చేదన్నారు. ఆయన అనుచరుడు సన్నిపోయిన ప్రసాద్ జలదంకి చెరువులో మట్టి అక్రమంగా తరలించేందుకు వస్తే తగిన గుణపాఠం చెప్పామని, అప్పుడే ఏమి చేయలేని మీరు ఇప్పుడు కావలి ఎమ్మెల్యే కావ్యాను ఏమి చేయగలరని హెచ్చరించారు. కావ్య గట్టిగా చూస్తే ప్రతాప్ కుమార్ రెడ్డికి ఫాంట్ తడిసిపోతుందని, ఇప్పటికైనా ప్రతాపరెడ్డి రౌడీ షీటర్లతో హత్య రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. కాబోయే కాలంలో రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని కావలి ప్రజలు మర్చిపోయే రోజులు వచ్చాయన్నారు. కావ్యపై హత్యాయత్నానికి పాల్పడిన వారిని, హత్యకు ప్రేరేపించిన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని జలదంకి ఎస్సై లతీఫున్నిసాకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆప్షన్ ఫయాజ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు దేవరపల్లి శ్రీనివాసులు, జలదంకి మండల టిడిపి నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# రంగడి సన్నిధిలో సామూహిక కుంకుమార్చన



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం రంగనాయకులపేట లోని శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానం నందు ఆగస్టు 22వ తేదీ శ్రావణ శుక్రవారం ఉదయం 9.30 గంటలకు సామూహిక కుంకుమార్చన జరుగునని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉభయకర్తలు గా బ్రాహ్మణ సేవా సంఘాల సమితి, నెల్లూరు వారు వ్యవహరిస్తున్నారు. మధ్యాహ్నం 12.00 గంటలకు అన్న ప్రసాద వినియోగము జరుగును అను వాటికి ఉభయదాత వేణుంబాక శివ కళ్యాణ్‌రెడ్డి చైతన్య నెల్లూరు వారు వ్యవహరిస్తున్నారని తెలిపారు. సాయంత్రం స్వామి వారి చంద్రప్రభ వాహనము జరుగునని తెలిపారు. పై పూజా కార్యక్రమంలో పాల్గొను భక్తులకు పూజా సామగ్రి ఉచితంగా దేవస్థానం వారు ఇస్తున్నట్లు తెలిపారు.కావున భక్తులెల్లరూ పై కార్యక్రమంలో పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావలసినదిగా కార్యనిర్వహణాధికారి తెలిపారు.

# వయో వృద్ధులును సంరక్షిద్దం, గౌరవిద్దాం

▸ లోక్ సత్తా నేత మాలకొండ రెడ్డి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** సమాజంలో వయో వృద్ధుల సంరక్షణ, పోషణ సామాజక భాధ్యత అని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటి సభ్యులు ఎం.మాలకొండరెడ్డి కోరారు. బుధవారం నాడు జాతీయవయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వయో వృద్ధులును గౌర వించి వారి అనుభవాలను, విజ్ఞానాన్ని సమాజానికి అందించాల్సిన భాధ్యత మనపై ఉందని అన్నారు. వృద్ధుల పోషణ, సంరక్షణ కొరకు 2007లో కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకొనిరవడం జరిగిందని అన్నారు. వృద్ధులను నిర్లక్ష్యం చేసి నిరాదరణకు గురి చేస్తే వారికి మూడు నెలలు జైలు లేదా ఐదు వేలు రూపాయలు జరిమానా విదిస్తారని తెలిపారు. నిరాదరణకు గురి ఐన వృద్ధులు లోక్ అదాలత్ ద్వారా ఉచ్చిత న్యాయ సహాయం, న్యాయ సలహాలు పొంది రక్షణ పొందాలని కోరారు. బిడ్డలు తల్లిదండ్రులును వృద్ధులను గౌరవించి ఆదరించాలని కోరారు.

# ఘనంగారాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** భారత మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలను వింజమూరులో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల కన్వీనర్ జగదీశ్వర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మద్దూరు రాజగోపాల్‌రెడ్డిల ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం సమీపంలోని సంచార జీవుల నివాసాల మధ్య ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వర్గీయ ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీలకు పేద వర్గాల ప్రజలు అంటే వారికి ఇష్టంగా ఉండేదని వారి సంక్షేమం కోసం అనేకమైన సంస్కరణలు చేసి వారిని సంస్కరించేందుకు కృషి చేశారన్నారు. అదేవిధంగా రాజీవ్ గాంధీ భారతదేశాన్ని శాస్త్ర సాంకేతిక వైపు ముందడుగు వేసేలా ప్రయత్నించిన ప్రధానిగా పేరుపొందారన్నారు. ఆయన కృషి వల్లే భారతదేశం సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పును సాధించిందని తెలిపారు అయినా టెలికాం రెవల్యూషన్ ఏర్పాటు చేసి టెలికాం వ్యవస్థలో అనేక మార్పులు తెచ్చారన్నారు అనంతరం అక్కడ నివాసులకు మిఠాయిలు పంచి పెట్టారు.

# వాగు పోరంబోకు ఆక్రమణలు తొలగించాలి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** శంకవరం గ్రామంలో వాగు వంక పోరంబోకు భూములను ఆక్రమించి ఉన్నవారు వాటిని తొలగించాలని బుధవారం శంకవరం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు స్థానిక మండల పార్టీ కన్వీనర్ గూడా నర్సారెడ్డి సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ కలిసి తహసిల్దార్‌ను కలిసి కోరారు. ఈ సందర్భంగా శంఖవరం టిడిపి నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు భూమిరెడ్డి నరసింహారెడ్డి నీటి సంఘం అధ్యక్షులు భూమిరెడ్డి పెంచల్‌రెడ్డి ఉపాధ్యక్షులు హజరత్‌రెడ్డిలు మాట్లాడుతూ.. శంకవరం సర్వే నంబర్ 167-1, 169లో రెండులో కొంతమంది షెడ్లు గడ్డివాములు ఏర్పాటు చేసుకొని ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని వాటిని తొలగించాలని కోరగా దౌర్జన్యానికి వస్తున్నారని ఇప్పటికైనాను అధికారులు వాటిని తొలగించి రానున్న వర్షాకాలంలో వాగు వంక పోరంబోకు భూముల్లో నీరు పోయేందుకు వీలు కల్పించాలని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అధికారుల చుట్టూ తిరిగినప్పటికీ ఉన్నతాధికారులు ఆక్రమణలు తొలగించాలని మండల స్థాయి అధికారులకు సూచించినప్పటికీ వారు అటువైపు కన్నెత్తి కూడా చూడలేదన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు గ్రామాన్ని సందర్శించి వాస్తవ పరిస్థితులను పరిశీలించి ఆక్రమణలు తొలగించాలని కోరుకుం టున్నారు. కార్యక్రమంలో భోగిరెడ్డి వెంకటరమణారెడ్డి, భూమిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, లింగాలదిన్నె రమణారెడ్డి, బోరెడ్డి దర్శన్‌రెడ్డి కొండారెడ్డిలు పాల్గొన్నారు.

# బంగారుకుటుంబం జ్ఞానమ్మను సన్మానించిన చంద్రబాబు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం చెర్లోయడవల్లికి చెందిన పి4పథకం ద్వారా బంగారుకుటుంబంగా ఎంపికైన జ్ఞానమ్మను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సన్మానించారు. రాష్ట్రవ్యాప్తంగా మార్గదర్శకులు, బంగారు కుటుంబం సభ్యులను విజయవాడలో సన్మానించారు. మే1వతేదీన ఆత్మకూరు మండలం నారంపేటవద్ద పారిశ్రామికపార్కును ముఖ్యమంత్రి ప్రారంభించిన సందర్భంగా జ్ఞానమ్మ కుటుంబాన్ని స్వచ్ఛందసంస్థ ప్రతినిధులు నాగేశ్వరరావు దత్తత తీసుకున్న విషయం విధితమే. ఇటీవల స్థానిక ఆర్డీవో భూమిరెడ్డి పావని ఆధ్వర్యంలో నాగేవ్వరరావు జ్ఞానమ్మ కుటుంబానికి లక్షరూపాయలు అందజేయగా ఆమె మేకలను కొనుగోలు చేసి ఉపాధి ఏర్పరుచుకున్నారు. ఆమెకు ఇంటిస్థలం కూడా మంజూరుచేస్తామని ఆర్డీవో పావని హామీ ఇచ్చారు. కాగా విజయవాడలో సన్మానించబడిన జ్ఞానమ్మను పలకరించిన చంద్రబాబునాయుడు ఆమెను ఆత్మకూరులో కార్యక్రమం సందర్భంగా నాగేశ్వరరావు దత్తత తీసుకున్న విషయాన్ని గుర్తించారు. బాగున్నావా, కుటుంబసభ్యులు బాగున్నారా అని ముఖ్య మంత్రి ఆప్యాయంగా అడిగారు. ఆత్మకూరు కార్యక్రమం సంగతిని ఆయన ప్రస్థావించి తనకు గుర్తున్నావని పేర్కొన్నారు. దత్తత తీసు కున్న నాగేశ్వరరావు ద్వారా ఉపాధి, పిల్లల చదు వులు పూర్తిచేసుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుకోవాలని,



పేదరికం నుండి పైకిరావాలని చంద్రబాబు నాయుడు జ్ఞానమ్మకు సూచించారు.

# బుజ్జిరెడ్డికి ఏఎంసీ వైస్‌చైర్మెన్ పదవి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గంలోని వ్యవసాయమార్కెట్‌కమిటీ వైస్‌చైర్మెన్ పదవి స్థానిక తెలుగుదేశం నాయకుడు గొట్టిగుండాల బుజ్జిరెడ్డిని వరించింది. రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆశీస్సులతో ఆయనకు ఈపదవి లభించింది. దాంతో ఆయన విజయవాడకు వెళ్ళి మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి ఆనంకు అత్యంత సన్నిహితనాయకుడైన బుజ్జిరెడ్డి అనాదిగా ఆయననే అనుసరిస్తున్నారు. మంత్రి ఆదేశాలు, పిలుపులు శిరోధార్యంగా భావిస్తుం టారు. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆనం రామనారాయణరెడ్డి విజయం కోసం తీవ్రంగా శ్రమించిన బుజ్జిరెడ్డి పలువురిని తెలుగు దేశంలోకి రప్పించడంలో కీలకపాత్ర పోషిం చారు. ఆనం వద్ద తగిన గుర్తింపు, ప్రాధాన్యత కలిగిన బుజ్జిరెడ్డి తెలుగుదేశం బలోపేతానికి, టిడిపి సభ్యత్వనమోదుకు, సుపరిపాలనలో ఏడాదిపూర్తి కార్యక్రమం తదితరాల్లో ఆయన చురుగ్గా పాల్గొన్నారు. ఆయన కృషికి ఫలితంగా నియోజకవర్గస్థాయి పరిధిగా కలిగిన ఆత్మకూరు వ్యవసాయమార్కెట్‌కమిటీ వైస్‌చైర్మెన్ పదవి దక్కింది. ఆయనకు ఈపదవి లభించడంపట్ల పలువురు తెలుగుదేశం నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు. ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం నాయకురాలు పులిమి శైలజారెడ్డి, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్ రెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు సుంకర పెంచల చౌదరి, సీనియర్ తెలుగుదేశం నాయకుడు కేతా విజయభాస్కరరెడ్డి, పట్టణ టిడిపి ప్రధానకార్యదర్శి తోడేటి వెంకటయ్య, జిల్లా తెలుగురైతు నాయకుడు మద్దినేని నారాయణ, పలువురు టిడిపి నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఆత్మకూరు మండలంలోని, పట్టణంలోని పలువురు నాయకులు, నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఆయనను అభినందించారు. వారందరికీ బుజ్జిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తనకు లభించిన పదవి ద్వారా రైతులకు సేవలందించేందుకు మంత్రి ఆనం సహకారంతో ప్రత్యేక శ్రద్ధతో కృషిచేస్తానని బుజ్జిరెడ్డి పేర్కొన్నారు.

# గతంకంటే మెరుగ్గా ఈ సారి గణేష్ నిమజ్జన ఏర్పాట్లు

**● రాష్ట్రంలోనే ఆదర్శంగా నెల్లూరు గణేష్ ఘాట్ ● ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై కమీషనర్ నందన్, నెల్లూరు ఆర్డీవో అనూష వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలు బుధవారం నిర్వహించారు. గణేష్ ఘాట్ లో గణేష్ నిమజ్జనానికి ఒకచక్కటి ప్రణాళికతో సింహపురి గణేష్ ఉత్సవ కమిటీ వారి సలహాలను తీసుకుకొని ముందుకు సాగుతున్నామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. గత ఏడాది జరిగిన చిన్న చిన్న పొరపాట్లు ఈ ఏడాది జరగకుండా సరిచేసుకుంటాం అని, ఈ సంవత్సరం గణేష్ నిమజ్జనాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తాం అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై ప్రత్యేక చొరవ తీసుకున్నారని, మంత్రి సహకారంతో గణేష్ ఘాట్‌లో ఏర్పాట్లు చేస్తున్నాం అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. పై కార్యక్రమంలో సింహపురి గణేష్ ఉత్సవ కమిటీ



అధ్యక్షులు బయ్యా శ్రీనివాస్, ఉత్సవ కమిటీ సభ్యులు సురేంద్ర రెడ్డి, కొండపల్లి శ్రీనివాస్, పిట్టి సత్య నాగేశ్వర రావు, వేలూరు మహేష్, ఉచ్చి భువనేశ్వర్ కుమార్, హర్షవర్ధన్, మహేష్, కాకు మురళి రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, శివ కుమార్, నారా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కాకాణితో కలిసి విజయవాడ చేరుకున్న పర్వతరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా జైలు నుంచి బుధవారం విడుద లైన అనంతరం మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డితో కలిసి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తాడేపల్లి చేరుకున్నారు. రీజనల్ కోఆర్డినేటర్ మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు గోవర్ధన్ రెడ్డిని పరామర్శిం చేందుకు తాడేపల్లికి విచ్చేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి, కారు మూరి నాగేశ్వరరావు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పలు అంశాల గురించి చర్చించారు. ఇకపై నెల్లూరు జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పార్టీ కార్యక్రమాలు ఉండబోనున్నాయన్న సంకేతాలను పార్టీ కేడర్ కు వారు పంపారు. ఏది ఏమైనా గోవర్ధన్ రెడ్డి జైలు నుంచి విడుదలవడంతో ఇకపై ఆయన పార్టీ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ యాక్టివ్ పాలిటిక్స్ నడపనున్నారు.

# కాకాణి గోవర్ధన్‌రెడ్డికి బెయిల్

**▶ కారాగారం అంతా వైసీపీ వాళ్లేనన్న కాకాణి**



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రాజకీయాలకు పెట్టింది పేరు నెల్లూరు.. పార్టీ ఏదైనా రెడ్డి సామజికవర్గమే నెల్లూరు రాజకీయాలను సాసిస్తుంది.. ఎక్కడో ఒక దిక్కడ బంధువర్గం వెళ్ళానుకొని ఉంటుంది. అది గొడవయినా.. రాఘడైనా.. అది ఒక నెల్లూరు రాజకీయాలకే సాధ్యం.. సర్వేపల్లి నియోజకవర్గం లో సోమిరెడ్డికి కాకాణిల పోరు మహా యుద్దాన్ని తలపిస్తుంది. దానిలో భాగమే కాకాణి ఖైదు జీవితాన్ని గడిపేటట్లు చేసింది. ఎన్నో ప్రయత్నాలు చేసి విఫలం అయిన తర్వాత సుదీర్ఘ జైలు జీవితం గడిపి నేడు విధులైన సందర్భంలో కాకాణి దూకుడు అదే తలపించింది.. ఒక్క అడుగు ముందుకేసి జైలులో అందరూ మావాళ్ళే అని చెప్పడం, అభిమానులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యుల్లో నూతన ఉత్సాహం రేకిత్తి చిన్నట్లు అయింది. పెద్దఎత్తున కార్యకర్తలు కేరింతల నడుమ ఇంటికి కాకాణి చేరుకొన్నారు

# నులిపురుగుల నివారణ ఆవశ్యకతను వివరించిన ఏడిఎం అండ్ హెచ్‌వో



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నులిపురుగల వలన కలిగెడి ఇబ్బందులు, వాటిని నివారించాల్సిన ఆవశ్యకతను గురించి జిల్లా అదనపువైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ షేక్ కాదర్‌వలీ వివరించారు. బుధవారం జాతీయనులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆయన ఆత్మకూరులోని బీసీ గురుకుల బాలికల హాస్టల్‌ను పరిశీలించారు. నులిపురుగులు ఉంటే మాల్న్యూట్రిషన్ ఏర్పడి పిల్లలకు అనేక అనారోగ్య పరిణామాలు తలెత్తుతాయన్నారు. అందుకుగాను ప్రతి ఆరునెలల కొకదపా ఆల్బెండాజోల్ మాత్రలు మ్రింగిస్తున్నామని, తద్వారా నులిపురుగల నావారణ జరుగుతుందన్నారు. అనంతరం ఆయన ఆత్మకూరు పట్టణంలోని అర్బన్ ప్రాధమికారోగ్యకేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈసందర్భంగా మలేరియాదోమను కనుగొన్న రోనాల్డ్‌రోస్ చిత్రపటానికి డాక్టర్ ఖాదర్‌వలీ పూలమాల వేసి నివాళులర్పించారు. దోమల ద్వారా వచ్చే వ్యాధులగురించి ఆయన సిబ్బందికి వివరించారు. రానున్నది వర్షాకాలమని, ఇంటిప్రదేశాల్లో నీరు నిల్వలేకుండా పరిశీలించాలని, ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని ఆయన సూచించారు. ఇళ్ళలో నీటితొట్లను శుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా, ఇళ్ళ ముందు కాలువల్లో ప్లాస్టిక్ బ్యాగులు, వస్తువులు వేయకుడా పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ప్రజలు చెత్తను మున్సిపల్ వాహనాల్లో వేసేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో అర్బన్ పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ షేక్ అస్మా, హెల్త్‌సూపర్‌వైజర్ సిద్ధం సుధాకర్, ప్రిన్సిపాల్ రమ్యశ్రీ, ఎంపిహెచ్‌ఏ జి.రవీందర్‌రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర నిధుల దుర్వినియోగంపై

# ముఖ్యమంత్రి సిట్ చేత దర్యాప్తు చేయించాలి

**బిజెపి నేత మిడతల రమేష్ డిమాండ్**



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** గృహ నిర్మాణంలో అవినీతిపై సిట్ చేత దర్యాప్తు జరిపించాలని బీజేపీ రాష్ట్ర నేతలు కాకు విజయలక్ష్మి, మిడతల రమేష్, చేనేత ఐక్యవేదిక కన్వీనర్ బుధవరపు బాలాజీ.. నెల్లూరు జిల్లా ఎస్సీ నాయకులు ముద్దు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గృహ నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం 18 వేల కోట్ల రూపాయలు హౌసింగ్ కార్పొరేషన్‌కు విడుదల చేసింది. పేదల గృహాలు కాంట్రాక్టర్ల చేత ఆప్షన్ త్రీ కింద నిర్మిస్తున్న గృహాలు అసంపూర్ణంగా ఉండగానే ఫైనల్ బిల్లులు చెల్లించారు. కాంట్రాక్టర్లు నిర్మించిన లక్ష గృహాలులో మౌలిక వసతులు లేవు. ఈ అసంపూర్ణ గృహాలు పేదల నివాసానికి పనికిరావు. కాంట్రాక్టర్లు 96500 ఇళ్లకు బేస్మెంట్ వేసి 40వేలు ఆదాయం పొంది నిర్మాణాలు వదిలేశారు. హౌసింగ్ అధికారులు ఆ నిర్మాణాలను పట్టించుకోవడం లేదు. గత ప్రభుత్వంలో తలుపులు కిటికీలు శానిటేషన్ ఎలక్ట్రిసిటీ వాటర్ ట్యాంక్‌లు లేకపోయినా నాలుగు వైపులా పూతపూసి సున్నం కొట్టి ఫైనల్ బిల్లులు చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అసంపూర్ణ గృహాలకు ముందు భాగంలో మాత్రమే సిమెంట్ పూసి సున్నం కొట్టి ఫైనల్ బిల్లులు చేసుకుంటున్నారు. స్లాబ్ నిర్మాణల నుండి ఇల్లులు పూర్తి చేసే పనులకు మాత్రమే హౌసింగ్ అధికారులు ప్రాధాన్యత ఇస్తున్నారు. గత ప్రభుత్వంలో లబ్ధిదారులు నిర్మించుకునే ఆప్షన్ వన్ స్కీం లో 591312 ఇల్ల నిర్మాణం జరిగితే... ప్రస్తుత ప్రభుత్వంలో 70745 గృహాలు 12శాతం నిర్మాణాలు జరిగాయి. కాంట్రాక్టర్లు నిర్మించి ఆప్షన్ త్రీ స్కీంలో గత ప్రభుత్వంలో41866 గృహాలకు ఫైనల్ బిల్లు చెల్లించారు. ప్రస్తుత ప్రభుత్వంలో 62146 గృహాలను 150శాతం నిర్మాణాలకు ఫైనల్ బిల్లులు చెల్లించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులు సొంతంగా కట్టుకునే గృహాలకు 3200 కోట్లు ప్రభుత్వం అదనంగా చెల్లించిన హౌసింగ్ అధికారులు పట్టించుకోనందువలన నిర్మాణాలలో పురోగతి లేదు. ఆప్షన్ వన్‌లో ఆదాయం ఉండదు కాబట్టి హౌసింగ్ అధికారులు ఆప్షన్ త్రీ మీద మాత్రమే దృష్టి సారించారు. ఆప్షన్ త్రీలో రాష్ట్రంలో 913 మంది కాంట్రాక్టర్లు నిర్మాణాలు చేపడుతుండగా.. హౌసింగ్ అధికారులు ఒకే ఒక కాంట్రాక్టర్ చేత 25వేల గృహాలుకు పైగా 41శాతం నిర్మాణాలు చేయించారు. గృహ నిర్మాణాలలో అక్రమాలు అవినీతిపై ముఖ్యమంత్రి కార్యాలయానికి మూడు పర్యాయాలు ఫిర్యాదు చేసిన స్పందన లేదు. అవినీతి నిరోధక శాఖ డిజిపి కార్యాలయం దృష్టికి తీసుకెళ్లిన వారు హౌసింగ్ విజిలెన్స్‌కు ఫిర్యాదులు బలయిస్తున్నారు. విజిలెన్స్ దర్యాప్తు జరిపిన చర్యలు తీసుకోకుండా ప్రభుత్వంలో పెద్దలు అడ్డుకుంటున్నారు. 18వేల కోట్లు కేంద్ర నిధులు వ్యయం చేశారు. కేంద్ర నిధులు దుర్వినియోగం జరుగుతుండడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిట్‌ను ఏర్పాటు చేసి దర్యాప్తు చేయించాలని నేతలు డిమాండ్ చేశారు.

## పెనుబర్తి గ్రామంలో ఆత్మ ఆధ్వర్యంలో రైతు శిక్షణ కార్యక్రమం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని పెనుబర్తి గ్రామంలో ఆత్మ ఆధ్వర్యంలో రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారిని పి.సత్యవాణి ఆత్మ పిడి ఐ.మురళి నెల్లూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బి.శ్రీదేవి మండల వ్యవసాయ అధికారి ఎస్‌వి నాగమోహన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిని పి.సత్యవాణి మాట్లాడుతూ.. రైతులు యూరియాని విచక్షణ రహితంగా వాడరాదని అనుమతించిన మోతాదు వరకే వాడవలనని తెలిపారు. అనంతరం ఆత్మా పీడీ ఐ.మురళి మాట్లాడుతూ.. వ్యవసాయ యాంత్రీకరణ గురించి డ్రోన్‌ల గురించి వివరించడం జరిగింది. అలాగే సహాయ వ్యవసాయ సంచాలకులు బి.శ్రీదేవి మాట్లాడుతూ.. ప్రతి రైతు విధిగా పంట నమోదు చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి వి.నాగమోహన్ మాట్లాడుతూ.. అన్నదాత సుఖీభవ రాని రైతులు వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి తగిన పత్రములు సమర్పించవలసిందిగా తెలియజేయడం జరిగింది. అలాగే రైతులు తమ యొక్క సందేహాలను తెలియపరచి వాటిని నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు షర్మిల, శివకుమార్, గ్రామ రైతులు వెంకటేశ్వర్‌రెడ్డి రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిల్డర్‌ను బెదిరించిన కేసులో అరుణ అనుచరులు అరెస్టు

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** కోవూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పడుగుపాడు గ్రామంలో ఒక అపార్ట్మెంట్ బిల్డర్‌ను బెదిరించి బ్లాక్ మెయిల్‌కు పాల్పడిందని నమోదైన కేసులో నిందితురాలు అరుణతోపాటు ఆమె అనుచరులను కూడా కోవూరు పోలీసులు అరెస్టు. ఈ మేరకు నెల్లూరు రెండవ అదనపు జ్యుషియల్ మెజిస్ట్రేట్, కోవూరు కోర్టు ఇన్‌చార్జ్ మెజిస్ట్రేట్ ఎల్.శారదారెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. కోవూరు పోలీసు పరిధిలోని పడుగుపాడు ప్రాంతంలో సాయి ఎంక్లేవ్ పేరిట బిల్డర్, ఫిర్యాది వెంకటమురళి కృష్ణమోహన్ ఒక అపార్ట్మెంట్‌ను నిర్మించారు. నిందితురాలు అరుణ 2020 సంవత్సరంలో అపార్ట్మెంట్లోని 403 నంబర్ గల ఇంటిలో 7500 తన తండ్రితో కలిసి అద్దెకు చేరింది. కాగా 2023వ సంవత్సరంలో ఆ ఇల్లు కొంటానని బిల్డర్‌ను నమ్మించి 28లక్షలు కొనుగోలుకు ఒప్పుకొని మూడు లక్ష రూపాయలు చెల్లించింది. తర్వాత నిందితురాలు అరుణ బిల్డర్ కు అద్దె చెల్లించడం మానేసి, ఒప్పందం ప్రకారం రావలసిన 25లక్షల రూపాయలకు కూడా ఇవ్వలేదు. దీనితో బిల్డర్ అరుణపై కోర్టులో సివిల్ దావా వేశాడు. ఈ నేపథ్యంలో నిందితురాలు అరుణ తన అనుచరులైన పల్లం వేణు, అల్లం రాజు, ఎలీషాల సహకారంతో బిల్డర్ మురళీకృష్ణ మోహన్ బంధించి గొంతు మీద కత్తి పెట్టి ఐదు లక్షలు ఇచ్చినట్లు బలవంతంగాఅగ్రిమెంట్ రాయించుకొని, అపార్ట్మెంట్‌లో తాను ఉంటున్న ఇల్లు తనకు విక్రయం జరగకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని నిందితురాలు అరుణ, ఫిర్యాది బిల్డర్‌ను బెదిరించింది. దీనిపై ఫిర్యాదు బిల్డర్ వెంకట మురళీకృష్ణ మోహన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు రూరల్ డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిడిగుంట అరుణను ఆమె అనుచరులను అదుపులోకి సమీపంలో అరెస్ట్ చేశారు. నిందితురాలు నిడిగుంట అరుణతో సహా నలుగురు నిందితులను మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి పై ఉత్తర్వులు చేశారు. కాగా నిందితురాలు అరుణ ఇటీవల జిల్లా ప్రభుత్వాసుపత్రిలో పెరోల్‌పై ఉన్న శిక్ష పడిన ఒక ఖైదీతో సన్నిహితంగా ఉన్న సన్నివేశాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నిడుగుంట అరుణ చేసిన దౌర్జన్య చర్యలు వెలుగు చూశాయి.

## ఉత్తరక్రియలకు హాజరైన వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు కప్పిర రేవతి తల్లి లలితమ్మ ఈనెల 6న స్వర్గస్తులయ్యారు. బుధవారం సంతపేటలోని తూకుమానుమిట్టలో జరిగిన లలితమ్మ ఉత్తరక్రియలకు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి తోపాటు పలువురు టిడిపి నాయకులు హాజరయ్యారు. లలితమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కపిల రేవతిని పరామర్శించి ధైర్యం చెప్పారు. తల్లి లేని లోటు తీర్చలేనిదని ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీకోదండ రామస్వామి, కాశీ విశ్వనాధుని ఆలయ నూతన కమిటీ నియామకం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని ఉస్మాన్ సాహెబ్ పేట నందు వెలసియున్న ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కోదండ రామస్వామి, శ్రీ కాశీ విశ్వనాథ స్వామి వారి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి సభ్యుల నియామకం బుధవారం జరిగింది. ఆలయ ప్రాంగణంలో నూతన ధర్మకర్తల మండలి సభ్యులు నియామక పత్రాలను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణా విద్యాసంస్థల జనరల్ మేనేజర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి దర్శయ్య హాజరై సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. దేవస్థానం చైర్మన్‌గా బొక్కా వెంకట శ్రీనివాస్ ఎంపిక కాగా కలతూరు రమేష్ బాబు మన్నెం సునీత, దోర్నాల లలిత, వేంపల్లి సుమంత్ కుమార్, గుజ్జల శ్రీవాణి, దాసరి రాజేశ్వరి, బత్తి నాగేంద్ర, బీమవరపు రాదయ్య తదితరులను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి దర్శయ్య ఎన్నికైన నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. సభ్యులు ఆలయ అభివృద్ధికి పాటుపడాలని విజయభాస్కర్ రెడ్డి కమిటీ సభ్యులకు సూచించారు.

## నేడు త్రాగునీటి సరఫరాకు అంతరాయం : కమీషనర్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరుపట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో గురువారం త్రాగునీటి సరఫరాకు అంతరాయం ఉంటుందని మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్ పేర్కొన్నారు. త్రాగునీటి పైప్‌లైన్ల మరమ్మత్తుల కారణంగా 3, 4, 5, 22వార్డుల పరిధిలో త్రాగునీటి సరఫరాకు అంతరాయం ఉంటుందని, మరుసటి రోజునుండి యధావిధిగా త్రాగునీటి సరఫరా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఈ అసౌకర్యానికి సహకరించాలని గంగాప్రసాద్ కోరారు.

## మంత్రి ఆనంకు ప్రత్యేక కృతజ్ఞతలు : వి.లక్ష్మిరెడ్డి

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్‌గా అనంతసాగరం మండలం పడమటి ఖమ్మంపాడు గ్రామానికి చెందిన వద్దిబోయిన లక్ష్మీ రెడ్డి ఎంపికైన విషయం విధితమే. మంగళవారం ఏఎంసీ డైరెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ.. ఏఎంసీకి ఎంపిక చేసిన ఆత్మకూరు నియోజకవర్గం శాసనసభ్యులు, రాష్ట్ర ధర్మాదాయ దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, నెల్లూరు జిల్లా సహకార సంఘం సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గిరి నాయుడు, అనంతసాగరం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మెట్టుకూరు కృష్ణారెడ్డికి ధన్యవాదాలు పేర్కొన్నారు.



# సమయపాలన పాటించని అధికారులు, సిబ్బంది !

**● సేవలంధక ఇక్కట్లు పడుతున్న మండల ప్రజలు ● కొరవడిన ఉన్నత అధికారుల పర్యవేక్షణ**

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. బుధవారం ఉదయం 11.40 గంటలవరకూ కార్యాలయ అధికారులు, సిబ్బంది రాకపోవడం గమనార్హం. ఆ తర్వాత నుంచి నెమ్మదిగా ఒక్కొక్కరు కార్యాలయానికి చేరుకున్నారు. దీంతో పని నిమిత్తం కార్యాలయానికి వచ్చిన ప్రజలు వేచిచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రతిరోజు మండలంలోని పలు గ్రామాల ప్రజలు కార్యాలయానికి వివిధ రకాల పనుల నిమిత్తం తహసీల్దార్ కార్యాలయానికి అర్జీదారులు బాధితులు వస్తుంటారు. ప్రజలు భూ సంబంధిత, పలు సర్టిఫికెట్ల జారీ తదితర విషయాల గురించి కార్యాలయ సిబ్బందిని అడిగితే చెప్పకపోగా.. ఏదో వంక కుంటి సాకు చెప్పి వ్యవహరిస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనితో మండల ప్రజలు సిబ్బంది చెప్పే మాటలకు వాపోతున్నారు. కార్యాలయ సిబ్బంది పనితీరుపై మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**కొరవడిన పర్యవేక్షణ :** ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే కార్యాలయ అధికారులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమయపాలన పాటించని, ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా మండల ప్రజలు తెలిపారు. ఇదేమిటయ్యా టైమ్ ఎంత అని అడిగితే ఏదో ఒక కుంటి సాకు చెప్పి మండల ప్రజలను మభ్య పెట్టడం విశేషం. ఇటువంటి కార్యాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**11:00 గంటల తర్వాత వస్తారు :** తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలు తమ అవసరాలు నిమిత్తం తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరగవలసిందే, కార్యాలయ అధికారులు, సిబ్బంది ఎవరూ సమయానికి రారు. నెమ్మదిగా ఉదయం 11 గంటల తర్వాత ఆఫీసుకు వస్తున్నారు. అప్పటి దాకా వేచి చూడాల్సిన పరిస్థితి. కార్యాలయ సిబ్బందిని ఏదైనా అడిగితే సరైన సమాధానం చెప్పకుండా ఏదో వంక సాకు చెప్తున్నారు అని ప్రజలు తమ ఆవేదన వ్యక్తపరిచారు.

# వెలగని దీపాలు

**సకాలంలో పూర్తి చేయని సెంట్రల్ లైటింగ్**

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలోని పొదలకూరు రోడ్డు సర్కిల్ నుంచి వాటర్ ట్యాంక్ ప్రాంతంలో డివైడర్స్ లో ఏర్పాటుచేసిన సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేయక పోవడంతో ఈ ప్రాంతంలో అందాకారం నెలకొంది. అధికారులు నగరపాలక సంస్థ పరిధిలోని బట్వాడి పాలెం నుంచి పొదలకూరు రోడ్డు సర్కిల్ వరకు డివైడర్స్‌లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. దీంతో ప్రాంతంలో ఎంతో సుందరంగా సెంట్రల్ లైటింగ్ ఉంది. అయితే బట్వాడి పాలెం నుంచి పొదలకూరు రోడ్డు సర్కిల్ ప్రాంతం వరకు సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేస్తారు. అక్కడ నుంచి వాటర్ ట్యాంక్ వరకు డివైడర్స్‌లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి ఆ ప్రాంతంలో మాత్రం విద్యుత్ వెలుగులు ఏర్పాటు చేయకపోవడం విశేషం. అయితే బట్వాడి పాలెం నుంచి పొదలకూరు రోడ్డు సర్కిల్ వరకు లైటింగ్ ఉండగా అక్కడ నుంచి వాటర్ ట్యాంక్ వరకు డివైడర్స్ లో ఏర్పాటుచేసిన సెంట్రల్ లైటింగ్ కు సంబంధించి డివైడర్స్‌లో లైటింగ్ ఏర్పాటు చేసినప్పటికీ వాటికి కనెక్షన్లు ఇవ్వలేదు. దీంతో ఒకపక్క పట్వాడి పాలెం ప్రాంతంలో వెలుగు ఉన్నప్పటికీ మరోపక్క వాటర్ ట్యాంక్ ప్రాంతం వరకు చీకటి వల్ల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ముందే నగరంలో చాలాచోట్ల చాలీచాలని వెలుతురుతో ప్రజలు అల్లాడుతున్నప్పటికీ ప్రజా ప్రతినిధులు ఎంతో కష్టపడి నగరంలో సుందరంగా ఉండే



విధంగా డివైడర్స్ ఏర్పాటు చేసి వాటిలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసినప్పటికీ వాటిని అధికారులు సకాలంలో పూర్తి చేయకపోవడం విశేషం. అధికారులు పర్యవేక్షణ రాత్రి పూట లైటింగ్ నిర్వహణపై లేకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సెంట్రల్ లైటింగ్ సకాలంలో పూర్తి చేస్తే పొదలకూరు రోడ్డు సర్కిల్ నుంచి వాటర్ ట్యాంక్ ప్రాంతం ఎంతో సుందరంగా ఉంటుంది. అయితే అధికారులు గత కొద్ది రోజుల నుంచి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసినప్పటికీ దానికి సంబంధించి కనెక్షన్స్ ఇవ్వకపోవడంతో లైట్లు వెలగక రాత్రిపూట అందాకారంగా మారింది. ఈ ప్రాంతంలో వాహనాల రద్దీ కూడా ఎక్కువగా ఉంటుంది. అలాంటి ప్రాంతంలో సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తిచేయకపోవడం గమనార్హం. ఇకనైనా నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు ఈ ప్రాంతంలో పర్యటించి సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# స్మార్ట్ స్ట్రీట్ బజార్ ప్రాజెక్టు పనులు వేగవంతం : కమిషనర్ వైఓ నందన్




**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** వీధి వ్యాపారుల ఆర్థిక అభ్యున్నతి కోసం పైలెట్ ప్రాజెక్టు కింద చేపడుతున్న 'స్మార్ట్ స్ట్రీట్ బజార్' ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తెస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ తెలిపారు. నెల్లూరు నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో స్మార్ట్ స్ట్రీట్ బజార్ లబ్ధిదారులు, మెప్మా విభాగం అధికారులతో సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు నారాయణ ఆలోచనలతో స్థానిక మైపాడు రోడ్డు జాఫర్ సాహెబ్ కెనాల్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ స్ట్రీట్ బజార్ పైలెట్ ప్రాజెక్టును అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేయనున్నామని తెలిపారు. స్మార్ట్ స్ట్రీట్ బజార్ దుకాణాలను అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులకు కేటాయించి, విభాగాల వారీగా ఉన్న దుకాణాలు ఒక ప్రాంతంలోనే అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వాటిలో ముఖ్యంగా సాలిడ్ ఫుడ్, లిక్విడ్స్, రెడీమేడ్, ఫ్యాన్సీ, ప్రొవిజన్స్, ఇతర ఆరు విభాగాలకు సంబంధించి దుకాణాల ఏర్పాటుకు అనుమతించామని తెలిపారు.

సూర్య

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9000483583

## పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు : కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని ఏడు అన్న క్యాంటీన్లలో సూచించిన ప్రమాణాలను తప్పనిసరిగా పాటించి ప్రజలకు అసౌకర్యం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ వైఓ నందన్ క్యాంటీన్ నిర్వాహకులను ఆదేశించారు. స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం అన్న క్యాంటీన్‌ను కమిషనర్ బుధవారం సందర్శించి ప్రజలకు అందుతున్న ఆహార నాణ్యత, ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అన్న క్యాంటీన్లలో చల్లటి, సురక్షిత తాగునీరు ప్రజలకు అందుబాటులో ఉంచాలని, టోకెన్ విధానం ద్వారా మాత్రమే ప్రజలకు ఆహారాన్ని అందించాలని క్యాంటీన్ నిర్వహకులకు సూచించారు. అనంతరం స్థానిక పరమేశ్వరి నగర్ ప్రాంతం ప్రధాన మార్గంలోని చికెన్ షాపులను కమిషనర్ తనిఖీ చేసి నిర్దేశించిన ప్రమాణాలను ఉల్లంఘించిన కారణంగా షాపులకు జరిమానాలు విధించారు. పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్య ధోరణి పునరావృతమైతే దుకాణాలను మూసివేస్తామని కమిషనర్ వారిని హెచ్చరించారు.

## మూలస్థానేశ్వరుని సన్నిధిలో ప్రదోషకాల అభిషేకం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ములాపేటలో వేంచేసియున్న శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం నాడు త్రయోదశి పర్వదినం పురస్కరించుకొని ఆలయంలో శ్రీ మూలస్థానేశ్వర స్వామికి, స్వామికి అభిముఖంగా ఉన్న నంది స్వరునికి విశేషంగా అభిషేకాలు నిర్వహించారు. ఈ వేడుకను చూడడానికి భక్తులు విశేషంగా తరలి వచ్చారు. అనంతరం రాత్రి నంది మీద స్వామి అమ్మవార్ల పల్లకి సేవ జరిపారు. ఈ వేడుకను ఆలయ కార్యనిర్వహణాధికారి ఆర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి ఆద్వర్యంలో ఆలయ అధికారులు ఘనంగా నిర్వహించారు.

# యువత బంగారు భవిష్యత్తు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం




- సీఎం అపార అనుభవం, దూర దృష్టితో రాష్ట్రంలో భారీగా పెట్టుబడితో పరిశ్రమలు
- పరిశ్రమలకు భూములిచ్చిన రైతులకు, నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం : ఎమ్మెల్యే ఇంటూరి
- పోర్టు ఆధారిత పరిశ్రమల రాకతో రామాయపట్నం పరిసర ప్రాంతాల రూపురేఖలు మారబోతున్నాయి
- జిల్లా కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** యువత బంగారు భవిష్యత్తుకు భద్రతతో కూడిన ఉద్యోగాలు కృంచడమే కూటమి ప్రభుత్వంలోని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం ఉదయం గుడ్లూరు మండలం చేవూరు గ్రామంలో ఇండోసోల్ సోలార్ పరిశ్రమలో భూములు కోల్పోయిన కుటుంబాలకు, స్థానిక యువతకు 73 మందికి ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ ఆనంద్, సబ్ కలెక్టర్ హిమవంశీ, ఇండోసోల్ సీఓ బాలచందర్ కృష్ణన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 2047 స్వర్ణాంధ్ర సాధన లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగుతున్నారన్నారు. యువ నాయకులు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు పాదయాత్ర సమయంలో ఇక్కడ ప్రజలు పనులు చేసుకోలేక దూర ప్రాంతాలకు వలసలు వెళ్లిపోతున్న విషయాన్ని గమనించి ఈ ప్రాంత ప్రజల కష్టాలు స్వయంగా గమనించి ప్రకాశం జిల్లాను పారిశ్రామిక హక్కుగా మారుస్తానని ఆనాడే హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు సారథ్యంలో కందుకూరు నియోజకవర్గం సమూలంగా మారిపోబోతున్నాయని, అత్యంత త్వరలో రాష్ట్రంలోని అన్ని పోర్టల్ లాగానే రామాయపట్నం పోర్టు ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. త్వరలో కందుకూరును ప్రకాశం జిల్లాలో చేసేందుకు సీఎం హామీ ఇచ్చారని తెలిపారు. వేలకోట్లతో చేవూరులో ఇండోసోల్ కంపెనీ పెట్టిన ప్రతినిధులకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెపి ఈ కంపెనీ ఏర్పాటుకు భూములిచ్చిన రైతులకు ఈ నియోజకవర్గ ప్రజలు జీవితాంతం రుణపడి ఉంటారని తెలియజేశారు. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు పెద్ద ఎత్తున ఈ కంపెనీలో కల్పించేందుకు చర్యలు చేపట్టామని పరిశ్రమలు రావడం సంతోషదాయకమని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ.. రామాయపట్నం పోర్టు ఆధారిత పరిశ్రమలకు భూములిచ్చిన రైతు కుటుంబాల్లోని యువతీ యువకులకు పరిశ్రమల్లో ఉద్యోగాలు కల్పించి వారికి తోడుగా ఉన్నామని చెప్పడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా చెప్పారు. గ్రామాల్లోని నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఇండోసోల్, బీపీసీఎల్ కంపెనీల ఏర్పాటుతో పెద్దఎత్తున స్థానికులకు ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ప్రస్తుతం ఇండోసోల్ కంపెనీలో స్థానికులకు 73 మందికి ఉద్యోగాలు కల్పిస్తున్నారని, ప్రతినెలా కూడా యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించేలా కంపెనీ ప్రతినిధులతో మాట్లాడినట్లు చెప్పారు. కేవలం భూములు తీసుకున్న కుటుంబాల వారే కాకుండా ఇతరులకు కూడా వారి అర్హత మేరకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. ఉద్యోగాలు పొంన వారందరూ కూడా తమ గ్రామాల్లోని మిగిలిన యువతకు అవగాహన కల్పించి వారంతా కూడా శిక్షణ పొం ఉద్యోగాలకు వచ్చేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. భూములు ఇచ్చిన కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఎప్పుడూ తామంతా అండగా నిలుస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ మాట్లాడుతూ.. ఏ దేశంలో చూసినా పోర్టు ఆధారిత పరిశ్రమలు ఉన్నచోటే అభివృద్ధి జరిగిందని చెప్పారు. మనదేశంలో కూడా ముంబయి, చెన్నై వంటి మహానగరాల అభివృద్ధికి ప్రధాన కారణం అక్కడ ఉన్న పోర్టులేనని చెప్పారు. మన ప్రాంతం కూడా భవిష్యత్‌లో మంచి అభివృద్ధి సాధిస్తుందని చెప్పారు. మన కుటుంబానికి, మన ఊరికి దగ్గరగా ఉంటూ పనిచేసే గొప్ప అవకాశాన్ని స్థానిక యువత సద్వినియోగం చేసుకోవాలని సబ్ కలెక్టర్ పిలుపునిచ్చారు. అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలి. స్థానిక యువతీ యువకులు ఉద్యోగాల కోసం తమ దరఖాస్తులను కంపెనీ కార్యాలయంలో గానీ, కంపెనీ ఈమెయిల్‌కు గానీ పంపాలని కంపెనీ హెచ్‌ఆర్ ప్రతినిధులు సూచించారు. అభ్యర్థుల అర్హతల మేరకు కార్పొరేషన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తామని వారు ఈ సందర్భంగా చెప్పారు. సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు. ప్రతిరోజు కూడా నాలుగు గంటలు వృత్తి నైపుణ్యంపై శిక్షణ ఇస్తామని తెలిపారు. మీటింగ్ అనంతరం కంపెనీ కార్పొరేట్ ప్రొఫైల్‌ను కలెక్టర్, ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం అతిథుల చేతుల మీదుగా చేవూరు, రావూరు, కరేడు, ఏలూరుపాడు గ్రామాల చెంన 73 మంకి ఉద్యోగ నియామాక పత్రాలను అందించారు. కార్యక్రమంలో ఇండోసోల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కె బాలచందర్ కృష్ణన్, బైరెడ్డి రంగారెడ్డి, జిల్లా స్కిల్ డెవలప్‌మెంటు అధికారి అబ్దుల్ ఖయ్యూం, కంపెనీ వివిధ భాగాల ప్రతినిధులు, మండలస్థాయి అధికారులు, స్థానిక గ్రామాల యువతీ యువకులు, రైతులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు ప్రగతిని పరుగులు తీయిస్తున్న మంత్రి ఆనం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధి విషయంలో గత 10సంవత్సరాలుగా పడకేసి ఉండగా నేటి శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయశాఖా మాత్యులు ఆనం రామనారాయణరెడ్డి వేగంగా ప్రగతిని పట్టాలెక్కించి పరుగులు తీయిస్తున్నారు. తాజాగా ఆయన నియోజకవర్గంలోని విద్యాలయాల అభివృద్ధికి 108లక్షలు, దేవాలయాల అభివృద్ధికి దాదాపు 500 లక్షల రూపాయల నిధులు సాధించారు. గతంలో రామ నారాయణరెడ్డి ఆత్మకూరు నియోజకవర్గ శాసన సభ్యులుగా వ్యవహరించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థికశాఖామాత్యులుగా వ్యవహరించారు. అప్పట్లో ఆత్మకూరు నియోజకవర్గానికి దాదాపు 2500కోట్ల రూపాయల నిధులు సాధించి అనేక రహదారులు, వంతెనలు, భవనాలు నిర్మించడంతోపాటు ప్రాంతీయ వైద్యశాలను, ప్రభుత్వ పాలిటెక్నిక్‌ను, రెవిన్యూ డివిజన్, మున్సిపాలిటీ, నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కస్తూర్బాపాఠశాలలు, ఆదర్శపాఠశాలలు, ఐటిఐలు సాధించారు. ఆత్మకూరులో అభివృద్ధికి చిహ్నం ఆనం అనే నానుడి జనాల్లో బలంగా నాటుకుపోయింది. 2024 ఎన్నికల్లో ఆయన టిడిపి తరపున అభ్యర్థికాగానే వైసిపి బలంగా ఉన్న ఈ నియోజకవర్గంలో అభివృద్ధి ప్రదాత వచ్చారు. ఆయన ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తే ప్రగతి పరుగులు తీస్తుందని అందరూ విశ్వశించి అనూహ్యంగా అన్నివర్గాలు ఆయనకు బాసటగా నిలిచి విజయం కట్టబెట్టారు. ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక సీనియర్‌గా, గతంలో అనేక మంత్రిత్వ శాఖలు నిర్వహించిన నేతగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్తించి ఆయనకు దేవాదాయమంత్రిగా ఎంపికచేశారు. ఆయన పదవి చేపట్టి ఏడాది కూడా కాకున్నా తన రాజకీయ, పాలనానుభవంతో ముఖ్యమంత్రి సాన్నిహిత్యంతో, సహచరమంత్రుల సహకారంతో ఆత్మకూరు అభివృద్ధికి కంకణ దారుడయ్యారు. టిడ్కో గృహాల్లో రామాలయాన్ని సాధించారు. పంచాయతీరాజ్ అతిధిగృహానికి 1.7కోట్ల రూపాయల నిధులు సాధించి శంఖుస్థాపన గావించారు. ఆర్‌అండ్‌బి అతిథిగృహం నిర్మాణం నిలిచిపోయి ఉండగా నిధులు సాధించి పూర్తిచేయించి ప్రారంభిం పజేశారు. ఆత్మకూరు మున్సిపాలిటీలో తాగునీరు, రోడ్డు, డ్రైనేజిలకు దాదాపు 65కోట్ల రూపాయలు సాధించారు. నిలిచిపోయి ఉన్న సోమశిల హైలెవెల్‌కెనాల్ నిర్మాణాలు, సోమశిల ప్రాజెకుట్ట ఆఫ్రాన్‌పనులు ప్రారంభింపజేశారు. ఆత్మ కూరు బైపాస్‌రోడ్డు విస్తరణ,సుందరీకరణకు 6.5కోట్ల రూపాయలు సాధించారు. నియోజకవర్గంలో సిమెంటు రోడ్ల నిర్మాణానికి కోట్లాదిరూపాయలను ఉపాధిహామీ పథకం ద్వారా మంత్రి ఆనం సాధించగా ఇప్పటికే అనేక రోడ్ల నిర్మాణాలు పూర్తికాగా పలురోడ్లు నిర్మాణంలో ఉన్నాయి. చెరువులు, కాలువల అభివృద్ధికి దాదాపు 100కోట్ల రూపాయలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఆత్మకూరులో ఆయన మంజూరు చేయించిన 100పడకల హాస్పిటల్ ఆయన ప్రతిపాదన,కృషితో జిల్లా వైద్యశాలగా అప్‌గ్రేడ్ కాగా అన్నీ వసతులు సమకూర్చలేదని ముఖ్యమంత్రి, వైద్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్ళి 300పడకల హాస్పటల్‌గా అభివృద్ధిచేసేందుకు తీవ్రంగా కృషిచేస్తున్నారు. ప్రభుత్వ ఏర్పడిన ఈ అతికొద్ది



సమయంలోనే ముఖ్యమంత్రిని 2దపాలు ఆత్మకూరు నియోజకవర్గానికి రప్పించి పలు అభివృద్ధి పనులకు శ్రీకారంచుట్టడంతోపాటు పలు హామీలు పొందారు. ఐదారు మంది మంత్రులను ఆత్మకూరుకు రప్పించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆత్మకూరుకు రప్పించి నారంపేటవద్ద పారిశ్రామికపార్కును ప్రారంభింపజేయడంతో అనేక పరిశ్రమాలు ఇక్కడ ఏర్పాటుకు అవకాశం ఏర్పడడంతోపాటు ముఖ్యమంత్రి హామీ కూడా లభించింది. దాంతో పరిశ్రమలు రాగవలన్న విశ్వాసం, వేలాదిమంది నిరుద్యోగయువతకు ఉద్యోగావకాశాలు లబించగలవన్న నమ్మకం జనాల్లో బలంగా ఏర్పడింది. నడికుడి-శ్రీకాళహస్తి రైలుమార్గం నత్తనడకన ఉండగా మంత్రి ఆనం దృష్టిసారించారు. త్వరితగతిన పూర్తిచేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేయగా ముఖ్యమంత్రి కూడా ఇటీవల ఆత్మకూరులో హామీ ఇచ్చారు. ఆత్మకూరు పట్టణ బైపాస్‌రోడ్డు విస్తరణకు, చెరువువద్ద సుందరీకరణకు, పట్టణం శివార్లలో బైపాస్‌రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయించి ప్రభుత్వం నుండి నిధులను మంత్రి రామనారాయణరెడ్డి సాధించారు. గత 10సంవత్సరాలుగా ఆత్మకూరులో ఎలాంటి అబివృద్ధి లేకుండా ఉన్న విషయం తెల్సిందే కాగా గతంలో నారంపేట వద్ద ఒక పరిశ్రమ ఏర్పాటు అంటూ శిలాఫలకం వైసిపి ప్రభుత్వం వేసినా ఆ పరిశ్రమను అప్పటి ముఖ్యమంత్రి తమ స్వంత జిల్లా కడపజిల్లాకు తరలించుకోవడం తెల్సిందేకాగా నారంపేట పార్కును అభివృద్ధి చేయించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుచేతులమీదుగా ప్రారంభించి పలు పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని సాక్షాత్తు ముఖ్యమంత్రితోనే హామీ ఇప్పించారు. అభివృద్ధిప్రధాతగా పేరుగాంచిన ఆనం రామనారాయణరెడ్డి ఈ10నెలల కాలంలోనే చేస్తున్న కృషి, పట్టుదల, సంకల్పం, లక్ష్యం చూస్తుంటే ఆత్మకూరు అభివృద్ధిని గతంలో పరుగులు తీయించిన మంత్రి నేడు ప్రగతిని పట్టాలెక్కిస్తున్నారని, ఇక స్పీడందుకుంటుందని, అనూహ్యంగా ఆత్మకూరు అభివృద్ధి సాధ్యమవుతుందని సర్వత్రా భావిస్తున్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీ, నియోజకవర్గంలోని ఆత్మకూరు, అనంతసాగరం, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల, మర్రిపాడు మండలాలు జనాలు ఆశించినదానికన్నా మరింతగా అభివృద్ధి సాధ్యమని అందరూ ఎంతో విశ్వాసంగా ఉన్నారు. ఆయన పార్టీపరంగా సభ్యత్వనమోదు, ఇతర పార్టీ కార్యకలాపాల్లో ప్రత్యేకంగా శ్రద్ధచూపుతూ రాష్ట్రంలోనే ద్వితియ స్థానంలో ఉంటున్నారు. ఆయనకు దేవాదాయశాఖను ముఖ్యమంత్రి అప్పగించగా నిరంతరం పర్యటిస్తూ రాష్ట్ర అధికారులతో సమీక్షిస్తూ పలు సంస్కరణలు, నిర్ణయాలు తదితరాలతో ఆయన బాధ్యతలను 100శాతం నిర్వహించారన్న పరిస్థితి అటు ప్రభుత్వ అధినేత వద్ద రికార్డు అయిందని కూడా తెలుస్తోంది. ఏదేమైనా ఆత్మకూరు అభివృద్ధి అంటే ఆనంతో సాధ్యం అన్న నానుడి నిజం కాగలదని సర్వత్రా భావిస్తున్నారు.